
నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 19 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## కావలి ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో నూతనంగా డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్.. మంగళవారం రాత్రి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం కావలి నియోజకవర్గం సమస్యలపై పలు అంశాల మీద చర్చించారు.

### తెలుగుదేశం పార్టీలోకి చేరిన
## వైఎస్ఆర్ సీపీ నాయకులు



వివరాలు 02లో

### వరద బాధితులకు పరిహారం పంపిణీలో
# కొత్త చరిత్ర

- **దేశానికే రోల్ మోడల్‌గా చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయాలు**
- **పరిహారంపైనా నోర్లు పారేసుకుంటే.. బాధితులే వచ్చి చొక్కాలు పట్టుకుంటారు**
- **బాధితులు పూర్తిగా కోలుకునే వరకూ అండగా కూటమి ప్రభుత్వం**
- **సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



*నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :*

వరద బాధితులను ఆదుకోవడంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో నిలిచిపోయేలా రికార్డు స్థాయిలో పరిహారం ప్రకటించారన్నారు. నీట మునిగిన ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ కు రూ.25వేలు, ఫస్ట్‌ఫ్లోర్ అయితే రూ.10 వేలు, కిరాణా షాపులకు రూ.25 వేలు, ఎంఎస్ఎంఈలకు టర్నోవర్‌ను బట్టి రూ.50 వేలు నుంచి రూ.లక్ష, ఆవులు, గేదెలకు రూ.50 వేలు, ఎద్దుకు రూ.40 వేలు, దూడలకు, రూ.25 వేలు చెల్లించబోతున్నారన్నారు. మేకలు, గొర్రెలకు కూడా రూ.7500 చొప్పున చెల్లించాలని నిర్ణయించడం ఒక చరిత్ర అని చెప్పారు. అలాగే పత్తి, వేరుశనగ, ధాన్యం, చెరకు పంటలకు హెక్టారుకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అరటి, పసుపు, మిరప, జామ పంటలకు హెక్టారుకు రూ.35 వేలు, తమలపాకుకు రూ.70 వేలు ఇవ్వబోతున్నారన్నారు. చరిత్రలో ఎప్పుడూ, ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బాధితులను ఆదుకోలేదన్నారు. నిత్యం ప్రభుత్వంపై నోర్లు పారేసుకునే వాళ్లు కూడా ఈ స్థాయిలో పరిహారం చెల్లింపును చూసి ముక్కున వేలేసుకోవాల్సిందేన్నారు. ఇంకా కూడా నోర్లు పారేసుకుంటే బాధితులే వచ్చి వారి చొక్కాలు పట్టుకునే పరిస్థితి వస్తుందని, గతంలో వరదలు వస్తే బాధితులు ముఖం కూడా చూడటానికి అప్పటి పాలకులకు ఇష్టం లేకపోవడాన్ని చూశామన్నారు. హెలికాప్టర్‌లో ఒక రౌండ్ కొట్టి ప్యాలెస్‌లో కూర్చున్న అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. విజయవాడలో వరదలకు కారణమైన బుడమేరు ప్రక్షాళనకు ఆపరేషన్ బుడమేరు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు చేపట్టబోతున్నారని, ఏలేరు విషయంలోనూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూపిన నిర్లక్ష్యంతో ఇప్పుడు రైతులు భారీగా నష్టపోయారు. అదృష్టవశాత్తు ప్రాణనష్టం సంభవించలేదన్నారు. వరద కాలువ కెపాసిటీని 10 వేలు క్యూసెక్కుల నుంచి 70 వేల క్యూసెక్కులకు పెంచాలని గతంలో నిర్ణయించిన విషయం కూడా తెలియకుండా రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించాడని విమర్శించారు. కాలువ సామర్థ్యాన్ని 70 వేల క్యూసెక్కులకు పెంచేందుకు టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేస్తే 14 వేల క్యూసెక్కులంటున్నాడని, మొత్తం మీద దేవుడి దయతో ప్రజలు వరద కష్టాల నుంచి కోలుకుని సాధారణ పరిస్థితికి చేరుకుంటున్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.

### వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ
## ఇంచార్జ్ బాధ్యతలు

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అప్పగింత**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాల యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.. ఇతర జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు. సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జిగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. గత సంవత్సరం నుంచి చంద్రశేఖర్ రెడ్డికి ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగించి పని చేయించారు. ప్రధానంగా ఎమ్మెల్సీ బాధ్యతలతోపాటు వేంకటగిరి నియోజకవర్గ పరిశీలకులుగా.. నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షునిగా.. నెల్లూరు నగర నియోజకవర్గ అబ్జర్వర్‌గా.. ప్రభుత్వ ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా.. ప్రస్తుతం నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జీగా.. ఇలా చంద్రశేఖర్ రెడ్డి మీద ఉన్న అపార నమ్మకంతో జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగిస్తున్నప్పటికీ పార్టీ అవసరాల దృష్ట్యా అన్నింటినీ ఓర్పుగా చంద్ర శేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలబడి పని చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డిని అందరూ అభినందించడం విశేషం.

### దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి కేంద్రం సేవలను
## సద్వినియోగం చేసుకోవాలి

- **అత్యాధునిక సౌకర్యాలతో వికలాంగులకు**
- **వృత్తి నైపుణ్య అభివృద్ధి కోర్సులు**
- **కలెక్టర్ ఆనంద్**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి, పునరావాస కల్పన, సాధికారత సమ్మిళిత ప్రాంతీయ కేంద్రాన్ని (సిఆర్‌సి సెంటర్) దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకుని మానసికంగా ధృఢంగా తయారుకావాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాచలం సమీపంలోని అనుపల్లిపాడు గ్రామంలో గల సిఆర్‌సి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కేంద్రంలో దివ్యాంగులు తమ నైపుణ్యాలతో తయారు చేసిన వివిధ వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు శిక్షణ, టైలరింగ్ మొదలైన వృత్తి నైపుణ్యాలను స్వయంగా పరిశీలించి దివ్యాంగులతో

-మిగతా 2లో

### కలవరం పుట్టిస్తున్న ద్విచక్ర వాహనం
# దొంగలు



**ఫిర్యాదుల మీద ఫిర్యాదులు**

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రోజురోజుకీ ద్విచక్రవాహన చోదకులు ఎక్కువయ్యారు. కావలి పట్టణంలో ప్రతిరోజు ద్విచక్ర వాహనాలు దొంగలింపబడుతున్నాయి. కావలి పట్టణ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లకు రోజుకు ద్విచక్ర వాహన యజమానులు ఫిర్యాదులు చేయడం పరిపాటిగా మారిపోయింది. కావలి పట్టణంలో కొంతమంది గ్రూపులుగా ఏర్పడి చెడు అలవాట్లకు బానిసై, జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహన లను అదును చూసుకొని దొంగిలించడం జరుగుతుంది. ఎక్కడైతే ఈ వాహన చోదకులు దొంగతనం చేస్తారో అక్కడ సీసీ కెమెరాలను లేకుండా తెలివిగా తప్పించుకునే విధముగా ఆలోచించుకొని, ఈ దొంగతనాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై ఒకటవ, రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వాహన యజమానులకు పట్టణంలో కొంత మంది కొత్త వ్యక్తులు సంచరిస్తున్నారని ద్విచక్ర వాహనదారులు ఇంటివద్ద జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, లేకపోతే ద్విచక్ర వాహనాలు దొంగతనానికి గురవుతున్నాయని, జాగ్రత్తలు తీసుకోవాలని వాహన యజమానులకు తెలుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ కావలి పట్టణంలో రోజు రోజుకు ద్విచక్ర వాహన చోదకులు ద్విచక్ర యజమానులను కలవరపెడుతున్నట్లు సమాచారం. ద్విచక్ర వాహన చోదకుల నుండి రక్షణ కల్పించి దొంగిలించిన వాహనాలను తిరిగి ఇప్పించాలని కావలి పట్టణ పోలీస్ ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయం పోలీసులకు ఒక సవాల్‌గా మారడం.. వారు కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం.

# అవినీతి నిర్మూలన మోడీతోనే సాధ్యం

**దేశ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తుంది కాంగ్రెస్ - కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అవినీతి నిర్మూలన ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని భారతదేశపు ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ చూస్తుందని బుధవారం రామ్మూర్తి నగర్ బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. బీజేపీ నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తిగా నరేంద్ర మోడీ బీజేపీలో అంచలంచెలుగా ఎదిగారని, కాంగ్రెస్ పార్టీ అనేది కుటుంబ పాలన పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ లేనని, 140 కోట్ల మంది ఆయన కుటుంబ సభ్యులే అని అనుకొని, తనకంటూ కుటుంబం లేదని, తన తల్లి చనిపోయిన రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశానికి పని చేశాడని, తన రాజకీయ జీవితంలో నాడు ముఖ్యమంత్రిగా నేడు ప్రధానమంత్రిగా, ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా చేసిన ఏకైక వ్యక్తి మోడీనే అని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ హయాంలో ఏ రాష్ట్రంలో చూసినా.. బాంబు పేలుళ్లు టెర్రరిస్టులు, ఉగ్రవాదులు పెచ్చు మీరే పరిస్థితి, ఇవాళ నరేంద్ర మోడీ ప్రభుత్వంలో టెర్రరిస్ట్ లని ఉగ్రవాదుల్ని, ఉక్కు పిడికిలితో అణిచివేయడం జరిగిందని, దేశంలో ప్రజలకు రక్షణ కల్పించిన వ్యక్తి నరేంద్ర మోడీ అని, కరోనా సమయంలో మన దేశ ప్రజలను కాపాడటమే కాక మిగతా 60 దేశాలకు కరోనా వ్యాక్సిని ఎగుమతి చేసి వారి ప్రాణాలు కూడా కాపాడిన ఘనత నరేంద్ర మోడీదేనన్నారు. గత పాలనలో ఆయుధాలను దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి నేటి పాలనలో ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామంటే అది ఒక నరేంద్ర మోడీ పాలనకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కులాలకు మతాలకు, పార్టీలకు, అతీతంగా ఎవరైతే అర్హులవుతారో వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా కాశ్మీర్‌కి శాశ్వత పరిష్కారం చేశారని, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, రిజర్వేషన్స్‌ని పూర్తిగా వ్యతిరేకించారని, కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రి కుర్చీ కోసం, మజ్లిస్ పార్టీతో, ఎంఐఎంతో, కేరళలో ముస్లిం లీగ్‌తో, టెర్రరిస్టులతో చేతులు కలిపిందని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందీగట్ల రాజేశ్వరి, నమామిగంగే కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శులు చిలుకా ప్రవీణ్ కుమార్, కాసా సీనయ్య, బీజేవైఎం అధ్యక్షులు అశోక్ నాయుడు, మండల అధ్యక్షుడు మల్లీ రవి, బండారు సురేష్ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్స్ ముని సురేష్, పిడుగు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అభినందించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట బివిఎస్ బాలికల పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని తుమ్మల పూజిత ఇటీవల భూటాన్ దేశంలో జరిగిన అంతర్జాతీయ "అట్యా - పాట్యా" ఛాంపియన్ షిప్ 2023 -24 క్రీడల్లో బంగారు పతకం సాధించింది. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ విద్యార్థినిని ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాల విద్యార్థినిగా విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూనే క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆదర్శనీయమని ప్రశంసించారు. అనంతరం పాఠశాల పిఈటీ అజయ్ మాట్లాడుతూ విద్యార్థిని పూజిత, ఖోఖో, అథ్లెటిక్స్, సాఫ్ట్ బాల్, అట్యా - నాట్యా క్రీడల్లో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచిందని, ఇప్పటివరకు 5 జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విజేతగా నిలిచిందని తెలిపారు. 2 సార్లు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో నెల్లూరు జిల్లా జట్టు రజతం, కాంస్యం పతకాలు గెలవడంలో ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు. అదేవిధంగా ఇటీవల ఆగస్టు 29వ తేదీన జాతీయ స్థాయి క్రీడా దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ వారు ఎంపిక చేయబడిన "ది బెస్ట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఇన్ స్పోర్ట్స్ అవార్డ్ 2024"ను బివిఎస్ బాలికల మున్సిపల్ హై స్కూల్ సాధించడంలో విద్యార్థిని పూజిత ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. ఇటీవల పాండిచేరి రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి "అట్యా - పాట్యా" పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు తరపున అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో భూటాన్ దేశం లో సెప్టెంబర్ 12 వ తేదీన జరిగిన "8 వ సౌత్ ఆసియన్ అట్యా - పాట్యా ఛాంపియన్ షిప్ - 2024" భారత బాలికల జట్టులో స్థానం సాధించిన పూజిత బంగారు పతకాన్ని కైవసం చేసుకుందని పిఈటీ అజయ్ ప్రశంసించారు. మొట్టమొదటి సారి ఈ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొన్న మొదటి క్రీడాకారిణిగా, అందులోనూ మన నెల్లూరు నగరం, మున్సిపల్ పాఠశాల విద్యార్థిని కావడం అభినందనీయం అని కమిషనర్ కొనియాడారు.



## సమస్యలను నగరపాలక సంస్థ దృష్టికి తీసుకురండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నగరపాలక సంస్థకు సంబంధించిన పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర స్థానిక సమస్యలను కార్పొరేషన్ కార్యాలయం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, పై సమస్యల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని కమిషనర్ సూర్యతేజ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 లేదా 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల లోపు సమస్యలను తెలియజేయాలని కోరారు. అదేవిధంగా అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలియజేశారు.

## ట్రాఫిక్ నిర్వహణకు చర్యలు తీసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ అంశంపై కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పార్కింగ్, ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలు తెలపాలన్నారు. జాతీ య రహదారిపై సెంట్రల్ లైటింగ్ నిర్వహణ, ప్రధాన మార్గాలు, కూడళ్లలో లైటింగ్ మెరుగుదల అంశాలపై చర్చించారు. ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకతను తెలిపేలా అవగాహన కల్పించాలని కోరారు. నగరవ్యాప్తంగా సీసీ టీవీ కెమెరాల ఏర్పాటును పెంచి, పర్యవేక్షిం చాలని కమిషనర్ తెలిపారు. సమావేశంలో నగర డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, 4వ నగర సీఐ రోశయ్య, సౌత్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, నార్త్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ పాల్గొన్నారు.

## మందులు షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బిపిఎస్ సెంటర్ దగ్గర ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపును బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వ్యాపారం దినదినా భివృద్ధి చెందాలని, ప్రజలకు అన్ని మందులు అందుబాటులో సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు పొందాలని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మమేకమయ్యారు. ఎప్పటి నుంచి కేంద్రానికి వస్తున్నారు ? బాగా నేర్చుకుంటున్నారా.. అంటూ వారితో మాట్లాడారు. వికలాంగులకు అందిస్తున్న వివిధ పరికరాల గదిని పరిశీలించారు. వర్చువల్ రియాలిటీ గది, స్పీచ్‌థెరపీ, ఆడియోలజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ కేంద్రం, ఫిజియో థెరపీ, హైడ్రాలజీ తదితర శిక్షణ కేంద్రాలను సందర్శించగా, ఆయా కేంద్రాల పనితీరును ఇన్‌చార్జి డైరెక్టర్ జి.రామాంజులు కలెక్టర్‌కు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అత్యాధునిక వసతులతో వికలాంగుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉన్న ఈ కేంద్రాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో వికలాంగుల పింఛన్ పొందుతున్న వారిని గుర్తించడం, మండలాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించి దివ్యాంగులను ఎంపిక చేసి ఈ కేంద్రంలో వారికి వివిధ వృత్తి నైపుణ్య కోర్సులను నేర్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. వృత్తి నైపుణ్యంతో పాటు వికలాంగుల మానసిక స్థితి మెరుగుపడేందుకు ఈ కేంద్రంలో అనేకరకాల శిక్షణలు ఇస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులైన తమ పిల్లల మానసిక స్థితి, వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు తల్లిదండ్రులు ముందుకొచ్చి ఈ కేంద్రానికి తమ చిన్నారులను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు నేరుగా అనుపల్లిపాడులోని సిఆర్‌సి కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కేంద్రానికి బస్సు సౌకర్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట తహశీల్దారు శ్రీనివాసులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ వినయ్‌కుమార్, కేంద్రం ఇన్‌చార్జి డైరెక్టర్ జి.రామాంజులు, శిక్షకులు దేవీప్రియ, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సజ్జాపురం గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు గురునాథం ఏడుకొండలు, గురునాథం సీనయ్య, ప్రసాద్, రవి, బుజ్జయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, హరిబాబు, కామాక్షయ్య, శ్రీహరి, అనిల్, ఆర్య, సినయ్య, తదితరులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, గ్రామ సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ కొండయ్య, టీడీపీ నాయకులు పాశం గోపాలయ్య, యరగల కిష్టయ్య, నెల్లూరు వెంకటరమణ, శివరామయ్య, పెంచలయ్య, యానాదయ్య, ఆనందయ్య, శేఖర్, హజరతయ్య, పెంచలయ్య, హరి, శేఖరయ్య, ఏడుకొండలు, కే.పెంచలయ్య, అంకయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జనవాణికి విశేష స్పందన : జనసేన నాయకులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానికంగా పరిష్కారం చేయగల సమస్యలను అధికారులు స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపుతున్నామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 సంవత్సరాల నుంచి అల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్నామని, ఎటువంటి నోటీసులు లేకుండా విధులనుంచి తొలగించారు. మాకు న్యాయం చేయండి పారిశుద్ధ కార్మికులు కావలి నియోజకవర్గం అత్తవారింట్లో ఇబ్బందులు ఎదుర్కొంటుందని పోలీస్ స్టేషన్‌కి వెళ్తే న్యాయం జరగకపోగా ప్రైవేట్ వ్యక్తి తమను బెదిరిస్తున్నాడు నా బిడ్డ అత్తారింటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉంది న్యాయం చేయండి అంటూ ఓ తల్లి నెల్లూరు సిటీ నియోజకవర్గం కలెక్టరేట్ పదవీ విరమణ చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ రావాల్సిన పదవీ విరమణ బకాయిలు చెల్లించలేదు దయవుంచి మా డబ్బులు మాకు ఇప్పించండి రిటైర్డ్ ఉద్యోగులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొడవలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మేజర్ కుమార్తె తప్పిపోయిందని ఫిర్యాదు ఇచ్చాం. మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఆచూకీ దొరకలేదు దయచేసి మా బిడ్డ క్షేమంగా ఉందా లేదా మాకు సమాచారం ఇప్పించగలరు అంటూ ఒక తల్లి ఆవేదన కోవూరు నియోజకవర్గం బుధవారం స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాల్లో నరకయాతన అనుభవించిన ప్రజల నుంచి అర్జీలు సేకరించి స్థానికంగా పరిష్కరించగల సమస్యలు స్థానిక ఎమ్మెల్యేలు దృష్టికి అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నాం వాళ్ళు సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గాలను చూపుతున్నారు. జనవాణి కార్యక్రమం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల చేత న్యాయవాదులు నిపుణుల చేత



పరిశీలింపబడి వారి పరిష్కార మార్గాలను చూపే విధంగా జనమని ప్రోగ్రాం జరుగుతోంది. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు జనవాణి కార్యక్రమాన్ని చేపడుతున్నాము. సామాన్య ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల సమస్యలను విస్మరించిందని అన్నారు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కార మార్గాన్ని చూపటం అభినందనీయమన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జనసేన పార్టీ సీనియర్ నేత కోఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్, కోర్ కమిటీ సభ్యులు జమీర్, వై.రవి, గుడి హరి రెడ్డి, శేఖర్, నాయకులు కార్యకర్తలు వీరామహిళలు పాల్గొన్నారు.

# నారికేళ్ళపల్లిలో కంటైనర్ టెర్మినల్ పై కరపత్రాలు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నారికేళ్ళపల్లి గ్రామపంచాయతీలో బుధవారం సిఐటియు నాయకులు కంటైనర్ టెర్మినల్ పై కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 22వ తేదీన ముత్తుకూరు మండల కేంద్రంగా జరగమన్న కంటైనర్ టెర్మినల్ సాధనకై నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామ గ్రామాన నాయకులు ప్రచార జాత నిర్వహిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వాస్తవాలు వివరించి సభకు వచ్చే విధంగా అవగాహన కల్పిస్తూ కరపత్రాలు ఇస్తున్నారు. అదేవిధంగా పంటపాలెం గ్రామంలో కూడా ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడారు. స్వచ్ఛందంగా బహిరంగ సభకు జనం వచ్చి విజయవంతం చేసి భవిష్యత్తును కాపాడుకోవాలని తెలియజేశారు. పారిశ్రామిక రంగం బాగుంటేనే పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని తెలియజేస్తూ కరపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క రాధయ్య, శ్యాం ప్రసాద్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం గర్భిణీలకు, బాలింతలకు అత్యంతావశ్యకం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు అత్యంతా వశ్యకమని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. పోషణ్‌మహా కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన ఆదేశాల మేరకు స్థానిక సిడిపివో పి.సునీలతల పర్యవేక్షణలో సూపర్ వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని బంట్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార అవగాహనా సదస్సును అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈసందర్భంగా నాగేశ్వరి ప్రసంగిస్తూ ప్రతిఏటా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టత, పౌష్టికాహార ఆవశ్యకత, ప్రాధాన్యతలను వివరించి అవగాహన కల్పించేలా వారోత్సవాలు, మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని, దాంతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు నిత్యం తమ పరిధిలోవారికి అవగాహన కల్పిస్తుంటారని పేర్కొన్నారు. ప్రధానంగా గర్భిణీలు, బాలింతలు తగినరీతిలో పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య వంతంగా ఉంటూ రక్తహీనత సమస్యకు దూరంగా ఉండగలరని, సులభ ప్రసవం జరగడంతోపాటు పుట్టిన బిడ్డకు



అవసరం మేరకు పాలు తల్లినుండి లభిస్తాయని, వారు కూడా రక్తహీనతకు దూరంగా ఉండగలరని, అందుకే తమవంతుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఈ సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తుంటామని ఆమె పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహర ప్రాధాన్యత, ఆవశ్యకతను గుర్తించేలా అవగాహన పెంపొందించుకోవాలని, ఈసదస్సుల లక్ష్యానికి సార్ధకత చేకూర్చాలని నాగేశ్వరమ్మ కోరారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా, రక్తహీనత లేకుండేలా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కోడిగ్రుడ్లు, పాలు, బాలామృతం, సంపూర్ణపోషణ (సరుకులు), తదితరాలను సరఫరాచేస్తుందని, వాటిని తప్పకుండా తీసుకోవాలని, దాంతోపాటు తమకు అందుబాటులో స్వల్పవ్యయంతోనే లభించే ఆకుకూరలు, కూరగాయలు, వేరుశనగపప్పు తదితర బలవర్ధక పధార్ధాలను కూడా తయారుచేసుకొని భుజించాలని నాగేశ్వరమ్మ కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కె.ప్రతిమ, ఏఎన్ఎం టి.ప్రియాంక, ఎంఎస్‌కె టి.ప్రతిమ, అంగన్‌వాడీ కార్యకర్తలు జి.సుభాషిణి, షేక్ పీరాబీ, డి.కోటమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవల పై ప్రజలకు అవగాహన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోనే స్థానిక వెంగళరావు నగర పోస్టాఫీసు ఆవరణలో బుధవారం పోస్టల్ సేవలపై ఈ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సబ్ పోస్ట్ మాస్టర్ ఆర్‌వి విజయలక్ష్మి అద్యక్షతన, ముఖ్యఅతిదిగా కావలి లోక్ అదాలత్ సబ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ.. వెంగళరావు నగర్ పోస్ట్ ఆఫీస్ నందు పోస్టల్ సేవలు రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డి), సేవింగ్ బ్యాక్ (ఎస్‌బి), నెలవారీ ఆదాయం స్కీమ్ (ఎంఐఎస్), జాతీయ సేవింగ్ సర్టిఫికేట్స్ (ఎన్ఎస్ఎస్), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు (పిఎల్ఐ), సుకన్య సమృధి యోజన పథ మెదలస సేవలు (ఎస్ఎస్‌ఏ) ఈ వెంగళ రావు నగర్ పోస్ట్ ఆఫీసు నందు లభ్యం ఔతాయని తెలియ పరిచారు. ఈ అవకాశాన్నివెంగళరావు నగర్, ఇందిర నగర్, తుఫాన్ నగర్, ఇందిరమ్మ కాలని, బాలకృష్ణ రెడ్డి నగర్, బుడమ గుంట కాలని మరియు కావలి ప్రజలు కూడా సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు, వినియోగదారులు ప్రజలు పాల్గొన్నారు.

## క్వాలిటీ స్వగృహ ఫ్రూట్స్ ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బుధవారం జీడీడీ దివాకర్ కాంప్లెక్స్‌లో క్వాలిటీ హరి నేతృత్వంలో నిర్మించిన క్వాలిటీ స్వగృహ ఫుడ్స్‌ను పీఏబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిడిడి దివాకర్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రస్తుత పరిస్థితుల్లో అనారోగ్య దృష్ట్యా ప్రజలకు నాణ్యమైన ఫుడ్స్‌ను అందించాలని, ప్రజలు ఎక్కువమంది తమ ఉద్యోగాల రీత్యా వెళుతున్న సందర్భంలో తీరిక లేకపోవడం వలన బయట షాపులలో మక్కువ చూపుతున్న తరుణంలో ఈ షాపు ప్రజలకు మంచి నాణ్యమైన ఆహారరం అందించాలని దినదిన అభివృద్ధి చెందాలని వారు కోరారు.

## మెగా రక్త దాన శిబిరం



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదిన సందర్భంగా సేవా పక్వాడ్ కార్యక్రమలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో భాజపా జిల్లా కార్యాలయంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అశోక్ నాయుడు మాట్లాడుతూ.. నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా బీజేవైయం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో బాగంగా పలు నియోజకవర్గాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చెయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాలు గాంధి జయంతి వరకు కొనసాగుతాయని తెలిచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్ నాయుడు, ప్రధాన కార్యదర్శులు మురుగా నరేష్, తాళ్ళూరు నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు సాయికృష్ణ, అడపాల మదన్ సాయి రెడ్డి, కార్యదర్శులు పెంచలకృష్ణ, కృష్ణ సాయి, వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొని పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు.

# మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం స్టోన్ హౌస్ పేటలో గల చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో చేపట్టి రకరకాల మొక్కలు వేప మొక్కలు కానుగ మొక్కలు బాదం మొక్కలు మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళీ శాఖ సంచాలకులు వరప్రసాద్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించడంలో భాగంగా మొక్కలు నాటడం చాలా సంతోషకరమని మనకు ఉపయోగపడకపోయినా భావితరాలకు ఎంతగానో ఉపయోగపడి పర్యావరణాన్ని పరిరక్షించడంలో మనకెంతగానో తోడ్పాటు అందిస్తాయని ఆయన అన్నారు. అఖిలభారత పద్మశాలి సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. ప్రతిరోజు జౌళి శాఖతో అనుబంధం ఉన్న చేనేత కార్మికులు ఈ కార్యాలయంలో పనులు కోసం వస్తున్నందున వారికి కూడా ఈ మొక్కలు పెద్ద వృక్షాలై నీడను ఇవ్వటంతో పాటు చల్లని వాతావరణంలో సేద తీరేందుకు ఉపయోగపడతాయని సంకల్పంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లాలోని మండల కార్యాలయాల్లో చేనేత కార్మికులు నాయకులు మొక్కలునాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కడిమి వెంకట శేషయ్య, అఖిలభారత పద్మశాలి సంఘంకేంద్ర కమిటీ సభ్యులు రామనాథం రాజశేఖర్, నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు చింతలపూడి పెంచలయ్య, జౌళి శాఖ కార్యాలయం సిబ్బంది ప్రసాద్ రావు రజిని మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలు ప్రారంభం





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలు మర్రిపాడు ఉన్నత పాఠశాల నందు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి మాట్లాడుతూ.. క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రీడలు నిర్వహించ దానికి సహాయ సహకారాలు అందించిన సాహెూ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు జరిగిన పోటీలలో జూనియర్ వాలీబాల్ బాలుర విభాగంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల జట్టు, సీనియర్ వాలీబాల్ బాలుర విభాగంలో నందవరం మోడల్ స్కూల్ జట్టు, జూనియర్ కబడ్డీ బాలురు, బాలికల విభాగంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల జట్టు, సీనియర్ కబడ్డీలో బాలుర విభాగంలో నందవరం మోడల్ స్కూల్ జట్టు, ఖోఖో పోటీలలో జూనియర్ బాలురు, బాలికల విభాగంలో పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల జట్టు, జూనియర్ షటిల్ బాలుర విభాగంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించాయి. ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, సాహెూ ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, మర్రిపాడు ఉన్నత పాఠశాల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రమణయ్య, వైస్ చైర్మన్ సౌమ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు హరనాథ్, బాబు, అఫ్రోజ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యలపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి

- మంచి ఫలితాలను ఇస్తున్న జనవాణి
- అర్జీలు స్వీకరించిన జనసేన పార్టీ సీనియర్ నేత, కోఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున్ యాదవ్



**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరం చేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని జనసేన పార్టీ సీనియర్ నేత, కోఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. నూనె మల్లికార్జున యాదవ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు జనవాణి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల సమస్యలను విస్మరించిందని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కార మార్గాన్ని చూపటం అభినందనీయమన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకు వెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రామసభలను నిర్వహించి వరల్డ్ రికార్డు సాధించిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. నమ్మిన ప్రజలను, ఇచ్చిన హామీలను విస్మరించకుండా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని నూనె మల్లికార్జున యాదవ్ వివరించారు. భవిష్యత్తు తరాల మేలు కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కోర్ కమిటీ సభ్యులు జమీర్, వై.రవి, గుడి హరిరెడ్డి, శేఖర్, నాయకులు వీరామహిళలు పాల్గొన్నారు.

## బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవాలి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి ఈ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అందువలన ఈ సమావేశాలను ఉపయోగించుకొని విద్యార్థులకు బోధించే పద్ధతులను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. పాఠశాలలకు సమయానికి హాజరవడంతోపాటు విధులు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందన్న విషయం ప్రతి ఒక్క ఉపాధ్యాయులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందువలన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకొని విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ సమావేశంలో మర్రిపాడు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఎం.రఘునాథ్ బాధ్యతలు స్వీకరణ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు పోలీస్ స్టేషన్లో నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఎం.రఘునాథ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ రఘునాథ్ మాట్లాడుతూ.. మండలంలో జూదం, పేకాట, అక్రమ మద్యం, కోడి పందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ జయరాజ్, హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, లోకసాని ప్రసాద్, చంద్రపాల్, సుధాకర్, కిన్నెర ప్రసాద్, నారాయణ పాల్గొన్నారు.

## 30 మద్యం బాటిల్స్ స్వాధీనం వ్యక్తి అరెస్ట్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 30 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫున్నీసా తెలిపారు. బ్రాహ్మణక్రాక పెట్రోల్ బంక్ దగ్గర ఒక వ్యక్తి తెల్లని గోనసంచ పట్టుకొని తిరుగుతూ ఉండగా అనుమానం వచ్చి అతనిని తనిఖీ చేయగా అతని వద్ద 30 మద్యం బాటిల్స్ లభించాయని తెలిపారు. ఈ తనిఖీలలో కొత్తపాలెం కి చెందిన ఇరగబత్తిన మధుని అనుమానితుడిగా గుర్తించి తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 30 బాటిల్లు కలిగి ఉండడం గుర్తించి, 30 బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడులలో ఏఎస్ఐ హరిబాబు, కానిస్టేబుల్ సురేష్ జీప్ డ్రైవర్ శివ పాల్గొన్నట్టు తెలిపారు.

# మొక్కలునాటి పెంచడం సర్వదా శ్రేయం

**రవాణా ఉపకమీషనర్ చందర్**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అందరూ మొక్కలు విరివిగా నాటి పెంచడం సర్వదా శ్రేయస్కరం, అత్యంత ప్రయోజనకరమని నెల్లూరు జిల్లా రవాణాశాఖ ఉపకమీషనర్ బి.చందర్ పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులోని మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంలో ఎంవిఐ ఎం.రాములు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చందర్ ప్రసంగిస్తూ అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మొక్కలను విరివిగా నాటాలని ఆయన అన్నివర్గాల వారికి పిలుపునిచ్చారు. మనం చెట్లను నాటితే అవి మనల్ని కాపాడతాయన్నారు. మొక్కలు నాటిపెంచడం వలన పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవడం తదితర బోలెడు ప్రయోజనాలున్నాయని చందర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు అవకాశం ఉన్న చోట్లంతా విరివిగా మొక్కలు నాటిపెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్క్వాడ్ ఇన్స్‌పెక్టర్ సి.హెచ్.రాంబాబు, స్థానిక ఎంవిఐ ఎం.రాములు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు రవాణా కార్యాలయంలో మొక్కలు నాటుతున్న బి.చందర్

# అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వంలు ఐసిడిఎస్ పరిస్థితిని గమనించి బలోపేతం చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా మండల నాయకులు జి.శివప్రసాద్, ఏ.నాగయ్య, సిపిఎం పట్టణ ప్రధానకార్యదర్శి కె.డేవిడ్‌రాజు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్ట్‌కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ తదితరులు డిమాండ్ చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన గ్రాట్యుటీఅమలు తీర్పును ప్రక్కనపెట్టారన్నారు. కోర్కెల సాధనకు 42రోజులపాటు సమ్మె నిరవధికంగా చేశామని, అయితే నాడు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని వారు పేర్కొన్నారు. గత 10సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. దేశవ్యాపితంగా అంగన్‌వాడీలకు మొబైల్‌ఫోన్లు ఇవ్వకుండా పోషణ్‌ట్రాక్ యాప్‌ను తెచ్చి ఆధార్‌ను లింక్‌చేసి లబ్ధిదారుల లిస్టును తగ్గించిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయనందునే 42రోజులు నిరవధికసమ్మె చేయాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, ఐఎల్‌సి శిఫార్సుల ప్రకారం కనీసవేతనాలు 26వేల రూపాయలు, పెన్షన్, పి.ఎఫ్, ఇఎస్‌ఐలను అమలుచేయాలని, మినీవర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, ఆ సెంటర్లకు హెల్పర్లను నియమించాలని, 42రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం మినిట్స్‌కాపీలో అంగీకరించిన అంశాలను జీవోలుగా ఇవ్వాలని, అంగన్‌వాడీ ప్రీస్కూల్స్‌ను బలోపేతం చేయాలని, 5సంవత్సరాలలోపు పిల్లలు ప్రవేటు కాన్వెంట్లకు వెళ్ళకుండా జీవో ఇవ్వాలని, 4లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలని, ఐసిడిఎస్ ప్రవేటీకరణ, ప్రభుత్వసంస్థల ప్రవేటీకరణ ఆపాలని, ఎన్నికలనంతరం కొన్ని ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలను బలవంతంగా రాజీనామాలు చేయించడం, సెంటర్లకు తాళాలు వేయడం, రాజకీయవేధింపులకు పాల్పడడం ఆపాలని వారు డిమాండ్ చేశారు.

# వరదబాధితులకు ప్రగతిస్కూల్ 68వేలు విరాళం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ యాజమాన్యం, సిబ్బంది తమవంతుగా రూ.67,957 రూపాయల విరాళాన్ని అందజేశారు. స్కూల్ కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.అమరావతిలు తమ స్కూల్ సిబ్బంది, తమ స్కూల్ మేనేజ్‌మెంట్, విద్యార్థులనుండి సేకరించిన ఈమొత్తాన్ని డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి గోపాల్‌కు అందజేసి తద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి పంపారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి, అమరావతిలు మాట్లాడుతూ.. విజయవాడలో తీవ్రమైన వరదలు సంభవించి అనేక మంది నిరాశ్రయులయ్యారని, తమ హృదయం కలిచివేసిందని, తమవంతుగా తమ పాఠశాల తరపున 67,957రూపాయల సాయమందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక విద్యనందించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు సృజనాత్మక విద్యనందించాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గడ్డంవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న సముదాయ సమావేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాల పట్టిక ప్రకారం సముదాయ సమావేశాలు నిర్వహించాలని, ప్రతి ఉపాధ్యాయుడు సమావేశాలకు తప్పక హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు చర్చించుకుని బోధనోపకరణాలతో విద్యార్థులకు విద్యనందించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాల కొండయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా గంగాప్రసాద్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నియమితులైన గంగాప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా ఇక్కడ కమీషనర్‌గా షేక్ ఫజులుల్లా నియమితులై కొనసాగుతుండగా నూతనంగా సూళ్ళూరుపేటలో పనిచేస్తున్న గంగాప్రసాద్‌ను ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నియమించారు. దాంతో ఆయన బుధవారం ఫజులుల్లా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఫజులుల్లా, ఏయి జూపల్లి ప్రసద్, సిబ్బంది నూతన కమీషనర్ గంగాప్రసాద్‌ను స్వాగతిస్తూ సన్మానాలు చేశారు.



## పచ్చదనం- ప్రకృతి ధనం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో షార్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థతో కలిసి బుధవారం కస్తూరిబా కళాశాల ఆవరణంలో స్వచ్ఛత హి సేవ అనే కార్యక్రమాన్ని అందరితో కలిసి చెట్లను నాటే కార్యక్రమాన్ని మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. షార్ప్ స్వచ్ఛంద సేవ సంస్థ మేనేజర్, జె.రూత్ బెనోమి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా ఒక చెట్టును నాటి దాన్ని దత్తతకు తీసుకొని పర్యావరణంలో భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయురాలు వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల వ్యవస్థాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పథకాన్ని ప్రవేశపెట్టి ఆటో కార్మికులపై కేసులు బనాయించి ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిందని, కూటమి ప్రభుత్వమైనా ఆటో కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరకి శోర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయగిరి పట్టణంలో ఆటో కార్మికులతో కలిసి ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సొంత వాహనాలు ఉన్న వారు చాలా తక్కువగా ఉన్నారని, ప్రభుత్వం ఆటో కార్మికులకు సహకరించి 50శాతం సబ్సిడీతో ఆటోలు పంపిణీ చేయాలన్నారు. డీజిల్‌కు సైతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఆటోడ్రైవర్లను కొందరు దొంగలుగా పరిగణించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఉదయగిరి మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డుపై హర్షం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గతనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా 13.326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి రూ.4,500ల కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానం చేయడంపట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ చేతుల మీదుగా ధ్రువపత్రం అందుకోవడం పట్ల బుధవారం మండలంలోని గండిపాళెం గ్రామంలో టీడీపీ, జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి గాజులపల్లి అమర్నాద్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు ఇమ్రాన్, రెడ్డిబత్తిన సునీల్, రాయపాటి పీరావలి తదితరులు పాల్గొన్నారు.

## జీపుకు వేలంపాట

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఐసీడీఎస్ కార్యాలయానికి చెందిన పాత జీపుకు బుధవారం సీడీపీవో పచ్చవ లావణ్య ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ఏడు మంది పాల్గొనగా రూ.8,700 లకు గిరి అనే వ్యక్తి వేలంపాట పాడి జీపును దక్కించుకున్నాడు.

# రీ సర్వే కార్యక్రమాన్ని సక్రమంగా పూర్తి చేయాలి : జేసీ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో ప్రస్తుతం జరుగుతున్న భూముల రి సర్వే కార్యక్రమాన్ని సక్రమంగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. బుధవారం అయినా వింజమూరు మండలాన్ని సందర్శించి భూముల వివరాలను పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ ఎస్ఎం హమీద్‌తో మాట్లాడుతూ.. మండలంలో జరుగుతున్న రీ సర్వే పనులను సక్రమంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండారి కార్డుల ఆధారంగా పరిశీలించి ఎలాంటి తప్పిదం లేకుండా చేయాలన్నారు ఏ చిన్న పొరపాటు జరిగినా అందరూ బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మండలంలో 2928 మంది రైతులకు సంబంధించిన అసైన్మెంట్ చుక్కల భూములు ఇనామీ భూములు 94 74 ఎకరాలలో ఫ్రీ హోల్డ్ గత ప్రభుత్వ హయాంలో చేయడం జరిగిందని తెలిపారు. వాటన్నిటినీ మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి అపోహలు తావు లేకుండా చేసి నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ శీనా నాయక్ సబ్ రిజిస్టర్ సయ్యద్ మహబూబ్ బాషా కార్యాలయ సిబ్బంది ఇతరులు ఉన్నారు.

# కావలి ఎడవల్లి హైస్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలు





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని కావలి ఎడవల్లి జడ్పీ హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంబంధించిన ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గుంపర్లపాడు కావలి ఎడవల్లి ఏఎస్ పేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు అలాగే ఏఎ స్పేటలోని మోడల్ స్కూల్ చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలను ఎంఈఓ డి సాయిప్రసాద్ కావలి ఎడవల్లి హెచ్ఎంఓ వెంకటేశ్వర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్ 17 బాల బాలికలకు 200 మీటర్లు 400 మీటర్లు రన్నింగ్ లాంగ్ జంప్ షాట్ ఫుట్ డిస్కస్ త్రో జావెలెన్ త్రో త్రిపుల్ జంప్‌లలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే అండర్ 14 బాల బాలికలకు 100 మీటర్స్ 400 మీటర్స్ రన్నింగ్ లాంగ్ జంప్ షాట్ ఫుట్ డిస్కస్ త్రో లలో ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు అండర్ 17 విభాగంలో 200 మీటర్లు లాంగ్ జంప్ త్రిపుల్ జంప్‌లలో ఏఎస్ పేట మోడల్ స్కూల్ విద్యార్థులు షాట్ ఫుట్ డిస్కస్ త్రో జావెలిన్ త్రోలలో కావలి ఎడవల్లి విద్యార్థులు ప్రధాన స్థానం సాధించారు అలాగే అండర్ 14 విభాగంలో 100 మీటర్స్ 400 మీటర్స్ లలో ఏఎస్ పేట మోడల్ స్కూల్ విద్యార్థులు లాంగ్ జంప్ షార్ట్ ఫుట్ డిస్కస్ త్రో లలో కావలెడవల్లి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.సురేష్, ఎం.మర్మదా ఎం.వాసు, పి.దామస్ పీటర్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు

# మొక్కలు పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలోభాగంగా బుధవారం ఏఎస్ పేట మండలంలోని 19 పంచాయతీలకు మొక్కలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఒక్కొక్క పంచాయతీకి పది మొక్కలు చొప్పున సంబంధిత పంచాయతీ కార్యదర్శిలకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం కార్యదర్శులు వారి వారి సర్పంచ్‌లు ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో గాని పంచాయతీలలో గాని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ మేరకు సంబంధిత ఫోటోలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రవిశంకర్ పంచాయతీ కార్యదర్శులు భరత్, ప్రతాప్, మస్తానయ్య కుసుమా హరినాథ్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని సంఘసేవకుడు

# వావిలాల గోపాలకృష్ణయ్య



**జలదంకి, మేజర్‌న్యూస్ :** అలుపెరగని సంఘ సేవకుడు, స్వతంత్ర సమరయోధుడు మాజీ ఎమ్మెల్యే ఆదర్శ గాందే యవాది వావిలాల గోపాల కృష్ణయ్య పలువురికి ఆదర్శ ప్రాయుడని జలదంకి వ్యవసాయాశాఖ అధికారి శైలజ తెలిపారు. బుధవారం జలదంకి మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయంలో వావిలాల. గోపాల కృష్ణయ్య 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ.. గ్రంధాలయ ఉద్యమ పితామహులు, సారాయి వ్యతిరేక ఉద్యమం నిర్మాత ప్రజా ప్రతినిధులకు ఆదర్శ ప్రాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి విజయలక్ష్మి, లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషా, కొండాపురం గ్రంధాలయ అధికారి కొండయ్యతో కలిసి వావిలాల చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చదువర్యులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నియంత్రణ దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చాగలకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యాధికారి మురళీధర్ ఆధ్వర్యంలో జాతీయ నూరిపురుగుల నియంత్రణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల్లో నులిపురుగులను నియంత్రించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు బాగా పనిచేస్తాయని దానివల్ల విద్యార్థులకు ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు మాత్రను మింగించడం ప్రభుత్వ కార్యక్రమంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వరి పంట సాగులో తగు సస్యరక్షణ చర్యలు చేపడితే పెట్టుబడులు తగ్గించ కోవడంతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి ఆంజనేయులనాయక్ పేర్కొన్నార బుధవారం మండలంలోని అప్పసముద్రం, గుడినరవ, నేలటూరు గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటకు ఆకుముడత, కాండంతొలుచు పురుగులు ఆశించాయని గుర్తించి నివారణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్రీనివాసులకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను స్థానిక పోలీస్టేషన్లో జిల్లా పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యకుడు బిషప్ రెవరెండ్ ఓబులాపురం దేవప్రసన్నకుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబులాపురం కొండలరావు, చేవూరి బాబు, చేవూరి సైమన్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఎంపికలకు కోఆర్డినేటర్లు నియామకం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలకు సంబంధించి విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసే ప్రక్రియలో మండల విద్యాశాఖ కోఆర్డినేటర్లను ఎంపిక చేసిందని విద్యాశాఖ ఉన్నతాధికారి మధుసూదన్ తెలిపారు. బుధవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఎంపికలకు హాజరై పోటీల్లో పాల్గొనవచ్చునని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. 20వ తేదీన కోకో ,కబడి, వాలీబాల్, బ్యాట్మెంటన్ ఎంపికలు జరుగుతాయన్నారు. రెండో రోజు చెస్, యోగ,ఆథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు మండల కోఆర్డినేటర్లను కలవాలని తెలియజేశారు.

# నేలటూరుపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** హీఫర్ ఇంటర్నేషనల్, ఎస్ఈఐఎల్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా పశుసంవర్ధక శాఖసహకారంతో తీర ప్రాంత గ్రామమైన నేలటూరు పాలెంలో పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో ఆ శాఖ వైద్య నిపుణులు పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పశువులకు అవసరమైన మందులు, మినరల్ మిక్స్చర్స్, కాల్షియం, లివర్ టానిక్స్, నట్టల మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి48 మంది పాడి పరిశ్రమ రైతులు హాజరయ్యారు. ముఖ్యఅతిథులు, గ్రామ పెద్దలు, పశుసంవర్ధక శాఖ అధికారులు డా.నిర్మల, పశువుల డాక్టర్లు గోవర్ధన్, రాజ్యలక్ష్మీ, సరితా, శివశంకర్ రెడ్డి పశువులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అధికారులు రావు, రూపేష్, మూర్తి, హైఫర్ ఇంటర్నేషనల్ అధికారులు డా.శ్యామ్ కట్ట, డా.గణేష్, లోకనాథ్, ఇమ్రాన్, నిపుణుల సహకారంతో శిబిరం విజయవంతంగా పూర్తయింది పశువైద్య శిబిరం నందు పెద్ద పశువులు 232, సన్న జీవాలు 68, కోళ్లు 342, కుక్కలు 8 వాటికి ఉచితముగా



మందులు ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పరిశుభ్రత అందరి బాధ్యతని మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఏరి పరిశుభ్రత పాటించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ పోరాటం, ప్లాంటేషన్ డ్రైవ్, స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లడంతో రోగాల వ్యాప్తిని అరికట్టి మానవుని జీవితకాలం పెంచవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో డస్టబిన్లు ఏర్పాటు చేయించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్ ప్రొఫెసర్లు గోపికృష్ణ నారాయణస్వామి. కిషన్, శాంతి, రాజేశ్వరి, అశోక్, మనోజ్, కమలప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని చిరమణ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు మండల అభివృద్ధి అధికారి సి.శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న చెక్ డాం పూడిక తీత పనులను పర్యవేక్షించారు. సంబంధిత మాస్టర్లను పరిశీలించారు. ఉపాధి కూలీ దారులతో ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ కనీసం ఐదు గంటలు కూలి పని చేయాలని అప్పుడే గిట్టుబాటు కూలి 300 రూపాయలు చొప్పున వేతనం లభిస్తుందని ఆయన సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు జాబ్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. గ్రామాల్లోఎస్సీ ఎస్టీ లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు ప్రభుత్వం తరపున హార్టికల్చర్ క్రింద మొక్కల పెంపకం కుపెద్ద ఎత్తున చేపడుతున్నారని ఈ మొక్కల పెంపకం వలన ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందని కావున లబ్ధిదారులు ఆసక్తి ప్రదర్శించి మండలంలో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట టెక్నికల్ అసిస్టెంట్లు సతీష్ చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు పాల్గొన్నారు.

# కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం అనేమడుగు పంచాయతీ బైనాటివారిపాలెం గ్రామం వైఎస్సార్సీపీ నాయకులు రావినూతల కోటేశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి తోడుగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్‌గా ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్‌చార్జ్‌గా ఆనం విజయ కుమార్ రెడ్డిని నియమిస్తూ మాజీ సీఎం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. మొదటి నుంచి వైసీపీకి.. జగన్ మోహన్ రెడ్డికి విధేయుడుగా ఉన్న ఆనం విజయ్ కుమార్ రెడ్డి కుటుంబం 2024 ఎన్నికల్లో నెల్లూరు రూరల్ టికెట్ ఆశించిన ఆనం రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆదాలకు అవకాశం ఇచ్చారు. ఈసారి నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రూరల్ నియోజకవర్గంలోని ప్రజలు కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోషక ఆహార మహోత్సవాలు..

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సెక్టార్ పరిధిలోని పొదలకూరు మెయిన్ అంగన్వాడి కేంద్రం నందు పోషక ఆహార మహోత్సవా ల్లో భాగంగా బుధవారం అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల తల్లులకు పలు సలహాలు ఇచ్చారు. ఆరు నెలలు నిండిన తర్వాత శిశువులకు అదనపు ఆహారం ఇవ్వాలని, అలాగే తృణ ధాన్యములు గురించి వివరించారు. అనంతరం బాలింతల ప్రతి ఇంటికి వెళ్లి రక్తహీనత గురించి వివరిస్తూ, తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం హైమావతి, ఎమ్మెస్ కే.అశ్విని, చందన, అంగన్వాడి కార్యకర్తలు, సుమతి, జయమ్మ కాలేశ్వరి పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -4 పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సోషల్ వర్క్ విద్యార్థులు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో అపరిశుభ్రంగా ఉన్న కొన్ని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్ర పరిచారు. కళాశాలలోని క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు . ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కే.సునీత, ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.సుబ్బారెడ్డి ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ పాల్గొన్నారు.

# పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత భావించాలని పామాయిల్ ఫ్యాక్టరీల అధికారులు అన్నారు. బుధవారం పంటపాలెం బైపాస్ రోడ్డు మార్గంలో పామాయిల్ ఫ్యాక్టరీలు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని జరిపారు. ఆయిల్ ఫ్యాక్టరీల ముఖ్యమైన అధికారులు హాజరయ్యారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులు రావి విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అక్కడ పారిశుధ్యం కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాల అధికారులు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కాలుష్య రహిత సమాజం నిర్మిస్తామని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొంగూరు దళిత వాడ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళనున్న కొప్పాల రఘు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా, మర్రిపాడు మండలం, పొంగూరు గ్రామం దళిత ఎస్సీ మాదిగ ప్రజలు ఏర్పాటు చేసుకున్న వినాయక ఉత్సాహంలో భాగంగా ఊరేగింపుతో ర్యాలీగా వెళుతున్న వినాయక స్వామిని గ్రామంలో రానీయకుండా అగ్రవర్ణాలు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై వెంటనే స్పందించిన జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు స్థానిక మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. యుగాలు మారుతున్న ఈనాటికి దళితులపై జరుగుతున్న అంటరానితనం, అస్పృశ్యత, గ్రామ బహిష్కరణ లాంటివి పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదికపై, అట్రాసిటీ చట్టంపై అవగాహన లేని అధికారులపై రేపు సాయంత్రం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేయనున్న పొంగూరు గ్రామ దళిత ప్రజలు. పొంగూరు దళితవాడలో పౌర హక్కుల గ్రామసభలు ఏర్పాటు చేయాలని తద్వారా వివక్షత, అంటరానితనంపై అవగాహన కల్పించే దిశగా అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చెయ్యాలనే అంశాలపై కలవనున్నారు.

# ఆత్మకూరులో ఇసుకకు ఇక్కట్లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో ఇసుక లభించక భవననిర్మాణ యజమానులు తీవ్రంగా ఇబ్బందిపడుతుండగా భవననిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నామని లబోదిబో మంటున్నారు. గతం ప్రభుత్వంలో ఇసుక కొరతతో అందరూ తీవ్రంగా ఇబ్బంది పడకా ఇసుకాసురులు మాత్రం మాఫియాలుగా ఏర్పడి నదుల్లో ఇసుకను కొల్లగొట్టడం, రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చెలరేగడం తెల్సిందే. కాగా తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఇసుక ఉచితంగా లభిస్తుందన్న హామీ మేరకు అందరూ ఎదురుచూస్తుండగా ఆత్మకూరు మండలంలో ఇసుకరీచ్‌ను కూడా నిర్ధారణ చేయలేదు. మండలంలోని అప్పారావుపాళెం వద్ద పెన్నానది, బట్టేపాడు మార్గంలో బొగ్గేరు ఉన్నాయి. ఇసుకరీచ్ మాత్రం అప్పారావుపాళెం వద్ద ఉంటుండేది. పెన్నానదిలో ఇసుక నాణ్యంగా ఉంటుందని, బొగ్గేరులో ఓమోస్తరుగా ఉంటుందని భావిస్తుంటారు. అయితే ఈదపా ఇప్పటివరకు అప్పారావుపాళెం వద్ద ఇసుకరీచ్‌ను నిర్ధారించడం కానీ, ప్రారంభించడం కానీ జరగలేదు. దాంతో గత నాలుగునెలలుగా జనాలు ఇసుకకొరతతో అల్లాడుతున్నారు. పెన్నానది, బొగ్గేరులవద్దకు ఇసుకకు వెళ్ళాలంటే పోలీసులు పట్టుకొని వాహనాలను సీజ్‌చేస్తున్నారు. కేసులు నమోదైతే పెద్దమొత్తంలో అపరాధరుసుము చెల్లించాల్సి ఉంటుంది. దాంతో ట్రాక్టర్ల యజమానులు ఇసుక వైపుకు వెళ్ళాలంటే హడలిపోతున్నారు. ఒకటిఅరా ట్రాక్టర్లు దొంగచాటుగా ఇసుకను బొగ్గేరు నుండి తరలిస్తుంటే వారికి తనిఖీలు, మామూళ్ళ బెడద



తప్పడం లేదు. అదీగాక ఆత్మకూరులో ఇటీవల పోలీస్ అధికారులు నూతనంగా వచ్చారు. వారు కఠినతరంగా వ్యవహరిస్తున్నారని, తమకు ఇసుకకొరత తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంటుందని, పనులు ఆగిపోతున్నాయని ట్రాక్టర్ల యజమానులు, భవననిర్మాణదారులు, కార్మికులు చర్చించుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై అసంతృప్తి కూడా వ్యక్తం చేస్తున్నారు. ఇసుకకు తీవ్రంగా ఇబ్బందిపడుతుండగా ఇంకా ప్రభుత్వం ఇక్కడ ఇసుకరీచ్‌ను ఏర్పాటుచేయకుండా కాలయాపన చేస్తుండడం అత్యంత విచారకరమని, బాధాకరమని అభిప్రాయపడుతున్నారు. మరి ఇసుక ఇబ్బందులు ఎప్పటికి తొలగనున్నాయో చూడాల్సి ఉంది.




సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811


# ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల ప్రారంభం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 254 మంది బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ 2014 నుంచి 2019 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ నాటి మంత్రి పొంగూరు నారాయణ, ఆ నాటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక మంచి ఆలోచన చేసి ఈ ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలకోసం 15 కోట్లు నిధులు మంజూరు చేశారు. 2019 నుంచి 2024 దాకా ఈ ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. 254 మంది బిడ్డలకు బెడ్స్ కోసం నా స్నేహితుడు సమాధి సతీష్ కుమార్ యాదవ్ తనవంతుగా లక్ష రూపాయలు ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. కనీసపాటి సౌకర్యాలకు నేను కూడా నా వంతుగా లక్ష రూపాయలు ఇస్తున్నా. అలాగే 19వ డివిజన్ కార్పొరేటర్ నూకరాజు జ్యోతి ప్రియ, 19వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తనవంతుగా 20 ఫ్యాన్లను అందిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బత్తల కృష్ణ 30 ఫ్యాన్లను అందిస్తున్నారు. ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాల పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే మరో 10 కోట్లు నిధులు అవసరం. దానికి కూడా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తా,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్కచెరువుపాడులో ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సందర్శించారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఆ నాటి మంత్రివర్యులు పొంగూరు నారాయణ, ఆ నాటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక మంచి ఆలోచన చేసి ఈ ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలకోసం 15 కోట్లు నిధులు మంజూరు చేసారు. దాదాపు 80శాతం పనులు కూడా పూర్తయ్యాయి. 2019 నుంచి 2024 దాకా ఈ ఐదేళ్ల వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఆ నాడు నేను శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అభ్యర్ధించారు. జగన్ మోహన్ రెడ్డి సంతకం పెట్టినా ఆ సంతకం కాయితాలకే పరిమితం అయ్యింది తప్ప ఎక్కడాకుడా నిధులు రాలేదు. నాడు నారా లోకేష్ ప్రజాగళం పాదయాత్రకు వస్తే బహిరంగంగా చెప్పినమాట తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో తాత్కాలిక పనులు పూర్తి చేసి ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల పిల్లలు ఆటో నగర్ షెడ్లలో ఇబ్బందులు పడకుండా ఇక్కడికి మారుస్తామని మాట చెప్పారు. చెప్పినమాటకు కట్టుబడి నారా లోకేష్ గారు 254 మంది పిల్లలను కొత్త భవనంలోని మార్చారు. ఈ కార్యక్రమంలో 30, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేవూరులో స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం రేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కార్యక్రమానికి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళిక రచనలో భాగంగా బోధన అభ్యసన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ నిర్వహణ ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష పాఠ్యాంశ అనుభవాలు మెరుగైన అభ్యసనకు దోహదపడుతుంది అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఏ.సురేష్ కుమార్, షేక్ సుభాని, రాణి, ఎన్. శ్రీలత లను సన్మానించారు. టీఎల్ఎంలను తయారుచేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా చేపట్టండి

**- కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 20వ డివిజన్ కావేరి నగర్ హనుమాన్ జంక్షన్ ప్రాంతంతో పాటు 13వ డివిజన్ జగదీష్ నగర్ మున్సిపల్ పార్కు ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ హాజరై "ఏక్ పేడ్ మాకే నామ్" అనే అంశంపై రూపొందించిన అవగాహనా కార్యక్రమం విశిష్టతను, నగర వ్యాప్తంగా మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించి తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని, హరిత విప్లవంలో భాగం కావాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మహేష్ బాబు, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు సంపత్ కుమార్, సంజయ్, చైతన్య, ప్రదీప్ కుమార్, సురేష్, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీపనులు పరిశీలించిన ఎండిపో

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వురుపాడులో జాతీయగ్రామీణ ఉపాది హామీపథకం ద్వారా జరుగుతున్న కాలువ పూడికతీత పనులను బుధవారం స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పరిశీలించారు. అక్కడి పనులు పరిశీలించిన అనంతరం కూలీలతో మాట్లాడారు. హాజరును పరిశీలించారు. కూలీలు పనిచేస్తుండగా వారికి గిట్టుబాటు వేతనం లభిస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. పనులు కొలతల ప్రకారం నాణ్యతగా చేయాలని ఆయన సూచించారు. కూలీలకు దినసరి వేతనం 300రూపాయలకు తగ్గకుండా పని చేయించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించే పనులు



అటు గ్రామీణ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి, కూలీలకు ఉపాధి లభించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆమేరకు పనులు చేయించాలని ఆయన సిబ్బందికి సూచించారు. అవసరమైన పనులను గుర్తించి తగిన పాలనాపరమైన మంజూరు పొంది పనులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ తేజ, ఫీల్డ్‌అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.